RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 9 | పేజీలు : 4 | శనివారం 11 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

ఏఐ యుద్ధాలు చేసినా గెలిచేది సైనికులేనన్న రాజ్‌నాథ్

విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం

సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం

యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

# వియత్నాంలో బోటు ప్రమాదం... భారత ఎంబసీతో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్

వియత్నాంలో పడవ బోల్తా పడి 15 మంది భారతీయులు మృతి

మృతుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఉన్నట్లు వెల్లడి

స్పందించిన మంత్రి నారా లోకేశ్, ఎంబసీ అధికారులతో సంప్రదింపులు

బాధితులకు అన్ని విధాలా సాయం అందిస్తామని హామీ

కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని ఢిల్లీ ఏపీ భవన్ అధికారులకు ఆదేశం



వియత్నాంలో ఘోర పడవ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 15 మంది భారతీయులు జలసమాధి అయ్యారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా ఉన్నారని తెలియడంతో రాష్ట్రంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం తక్షణమే స్పందించి, సహాయక చర్యలకు ఉపక్రమించింది. ఈ విషయం తెలియగానే రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ వియత్నాంలోని భారత రాయబార కార్యాలయ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుత పరిస్థితుల గురించి ఆరా తీశారు. బాధితులకు తక్షణమే అవసరమైన సహాయం అందించాలని ఆయన ఎంబసీ అధికారులను కోరారు. ముఖ్యంగా, ప్రమాదంలో మరణించిన తెలుగువారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులకు మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఆ హంతకుడికి జగన్‌కి దగ్గరి పోలికలు ఉన్నాయి

వైసీపీకి రాజకీయ పార్టీ లక్షణాలు లేవన్న సీఎం చంద్రబాబు

గొడ్డలి, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ ప్రధాన అస్త్రాలని విమర్శ

కడప స్టీల్ ప్లాంట్ పేరుతో లక్షల కోట్ల సంపద ఆవిరైందని ఆరోపణ

తెలంగాణ ఆరు హత్యల హంతకుడి మనస్తత్వానికి, జగన్ వైఖరికి దగ్గరి పోలికలున్నాయని వ్యాఖ్య

సామాజిక మాధ్యమాల్లో ఫేక్ పోస్టుల కట్టడికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడి



వైసీపీకి ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఏమాత్రం లేవని, అదొక గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గొడ్డలి, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ అస్త్రాలని, వారి చరిత్ర మొత్తం రక్త చరిత్రేనని విమర్శించారు. తెలంగాణలో ఆరుగురిని కిరాతకంగా హత్య చేసిన హంతకుడి మనస్తత్వానికి, జగన్ వైఖరికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు.

**ఒక వ్యక్తి దాహానికి లక్షల కోట్ల సంపద ఆవిరి**

గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. కడప స్టీల్ ప్లాంట్ పేరుతో ఒక వ్యక్తి అవినీతి దాహానికి లక్షల కోట్ల విలువైన సహజ సంపద ఆవిరైందని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పేరుతో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని దుయ్యబట్టారు. బ్రహ్మణీ స్టీల్స్‌కు కేటాయించిన భూములను ప్రభుత్వం ఇప్పటికే వెనక్కి తీసుకుందని, అయితే ఓబులాపురం మైనింగ్ అంశం ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. జగన్, ఆయన కుటుంబం వల్ల ఎందరో ఐఏఎస్ అధికారులు బలయ్యారని, ఎంతోమంది వ్యాపారవేత్తలు సర్వనాశనమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా పెట్టుబడులు పెట్టేవారిని బెదిరించి, పరిశ్రమలను తరిమేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే భయంతోనే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని అన్నారు.

**హిట్, రన్ అండ్ ఎస్కేప్ వారి నైజం**

వైసీపీ నైజాన్ని చంద్రబాబు 'హిట్, రన్ అండ్ ఎస్కేప్'గా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏదో ఒక విధ్వంసం సృష్టించి, పక్క రాష్ట్రంలోని బెంగళూరులో తలదాచుకోవడం వారికి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని, నేతలను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియాను వ్యక్తిత్వ హననాలకు, మహిళలను బ్లాక్ మెయిల్ చేయడానికి వాడుకుంటున్నారని, ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఫేక్ పోస్టులను కట్టడి చేసేందుకు ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుపై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. సొంత ప్రయోజనాల కోసం రైతుల భూములను 22ఏ జాబితాలో పెట్టి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరిస్తోందని హామీ ఇచ్చారు.

**ఆ హంతకుడికి, జగన్‌కు దగ్గరి పోలికలు**

ఈ సందర్భంగా తెలంగాణలో జరిగిన ఓ దారుణ ఘటనను ప్రస్తావిస్తూ చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో ఓ వ్యక్తి తనపై పోక్సో కేసు పెట్టిందన్న కక్షతో బాధితురాలితో పాటు ఆమె కుటుంబాన్ని, తనకు సహకరించలేదని సొంత కుటుంబాన్ని కూడా కిరాతకంగా హత్య చేశాడు. అటువంటి సైకో మనస్తత్వానికీ, సొంత బాబాయిని చంపడం, కన్నతల్లి, చెల్లి విషయంలో జగన్ ప్రవర్తించిన తీరుకూ చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి" అని అన్నారు. వైసీపీ నేర ప్రవృత్తిని, దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరచాల్సిన బాధ్యత మీడియాపై ఉందని సూచించారు. భోగాపురం విమానాశ్రయం, పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తికావస్తుండటంతో గొడ్డలి పార్టీలో టెన్షన్ మొదలైందని చంద్రబాబు పేర్కొన్నారు.

# హెలికాప్టర్ ఆపితే.. రైల్లో వస్తారు

## జగన్ భీమవరం పర్యటనపై పేర్ని నాని

జగన్ భీమవరం పర్యటనను కూటమి ప్రభుత్వం అడ్డుకోలేదన్న పేర్ని నాని

హెలిప్యాడ్‌కు పర్మిషన్ ఇవ్వకపోతే జగన్ రైలు ఎక్కైనా వస్తారని వ్యాఖ్య

ఆక్వా రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ



ఆక్వా రైతుల సమస్యలపై వైసీపీ అధినేత జగన్ చేపట్టబోయే భీమవరం పర్యటనను కూటమి ప్రభుత్వం ఏ రకంగానూ అడ్డుకోలేదని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. ఒకవేళ హెలిప్యాడ్‌కు పర్మిషన్ ఇవ్వకపోతే.. జగన్ రైలు ఎక్కైనా సరే భీమవరం వచ్చి రైతులను కలుస్తారని తేల్చిచెప్పారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలోని బువ్వనపల్లిలో ఈరోజు జరిగిన ఆక్వా రైతుల ఆత్మీయ సమావేశంలో పేర్ని నాని పాల్గొని మాట్లాడారు.న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఆక్వా రైతాంగం తీవ్రమైన కష్టాల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్ని నాని మండిపడ్డారు. ఆక్వా మేత ధరలు ఆకాశాన్నంటుతున్నా వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. మేత కంపెనీల యాజమాన్యాలు, పాలకులు చేతులు కలపడం వల్లే పెట్టుబడి వ్యయం పెరిగిపోయి రైతులు భారీ నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆరోపించారు. ఆక్వా రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు జులై 15వ తేదీన జగన్ భీమవరం రావడం ఖాయమైందని పేర్ని నాని వెల్లడించారు. ఈ పర్యటనను ఫ్లాప్ చేయడానికి లేదా అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, కుతంత్రాలు చేసినా జగన్ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. "కూటమి ప్రభుత్వం హెలిప్యాడ్‌కు అనుమతులు నిరాకరిస్తే నిరాకరించుకోవచ్చు. జగన్ అవసరమైతే సామాన్యుడిలా రైల్లో ప్రయాణించి అయినా సరే ఇక్కడికి చేరుకుంటారు. రైతులను కలిసి వారి సమస్యలపై ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడుతారు" అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని, లేదంటే ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఆ రెండు పల్లె పొలాల్లో...

# పులి కోసం వేట

**ఆనవాళ్లు లభించలేదన్న అటవీ శాఖ అధికారులు.**

**చూసాము భయపడి పరిగెత్తాము అంటున్న రైతులు.**

**గోరంట్ల మండలం జీనం వాండ్ల పల్లి, కొత్త బయన్నపల్లి పొలాల్లో పులి సంచారం అంటూ వదంతులు**



**గోరంట్ల జులై 12 సీమ వార్త సాయంత్రం.**

గోరంట్ల మండలం పులేరు పంచాయతీ పరిధిలోని జీనం వాండ్లపల్లి మరియు కొత్త బయన్నపల్లి గ్రామ చివరు పొలాల్లో పులి సంచరిస్తుందన్న సమాచారం మేరకు అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ చంద్ర నాయక్, గిరీష్ లు హుటాహుటిన ఆ ప్రాంతంలో పులి అడుగుజాడల కోసం క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లోని నీటిమడుగుల వద్ద కాలువల వద్ద పులి కాదు గుర్తుల కోసం ప్రయత్నించామని అయితే ఎలాంటి ఆనవాళ్లు దొరకలేదని వారు తెలిపారు. అయితే శనివారం సాయంత్రం కూడా వాటి అన్నవాళ్ళ కోసం మరో ప్రయత్నిస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.అయితే జనం వాండ్ల పల్లి గ్రామానికి చెందిన మెడికల్ స్టోర్ చలపతి పొలంలోని మామిడి తోట ప్రాంతంలో పులి సంచరించినట్లు రైతులు మరోవైపు చెపుతున్నారు. గోరంట్ల పట్టణ చివర ప్రాంతాల్లోని రెండు గ్రామాల పొలాల్లో పులి సంచరిస్తుందన్న కార్లతో ఒకసారిగా ఆయా ప్రాంతాల ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

శనివారం 11 జూలై 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## పాసు బుక్కులపై నేతల ఫోటోలు వద్దు...

# బుక్కు రైతు హక్కు..!!

....యాడికి మండలానికి నీరు తెస్తా....ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి

రీ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి.





**తాడిపత్రి, జులై 11, సీమ వార్త సాయంత్రం:**
యాడికి మండలం చందన గ్రామంలో రీసర్వే పనులు పూర్తికావడంతో మండల వ్యాప్తంగా 2150 మంది రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పాసుబుక్కుపై నేతల ఫోటోలు ఎందుకు? అది మీ కష్టం, మీ భూమి. హక్కు మీకు మాత్రమే ఉంటుంది. రీసర్వే ద్వారా భూ రికార్డులు పక్కాగా ఉంటాయి. ఇకపై భూ వివాదాలకు తావు ఉండదు. యాడికి మండల రైతులకు సాగునీరు అందించడం నా ప్రథమ కర్తవ్యం. చంద్రబాబు గ నాయకత్వంలో రైతు సంక్షేమే మా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గుత్తి మండలం తొండపాడులోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో జరిగిన వివాహ వేడుకకు, పెద్దపప్పూరు మండలం చెర్లోపల్లి గ్రామంలోని నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు, గృహస్తులను ఆశీర్వదించారు.

## సర్ క్యాంపు జనానికి... నిమ్మల శ్రీధర్ భోజన వసతి.



**గోరంట్ల జులై 11 సీమ వార్త సాయంత్రం.**
గోరంట్ల పట్టణంలోని సంత మార్కెట్ వద్ద గల నాలుగవ సచివాలయం సమీపంలో అధికారులు ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రక్రియ సర్వే స్పెషల్ క్యాంపుకు హాజరైన సిబ్బందికి మరియు పట్టణ వాసులకు టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్ భోజనం వసతి కల్పించారు. మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపుకు వచ్చిన జనానికి గాని అక్కడ విధులు నిర్వహించే సిబ్బందికి గాని ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు నిమ్మల శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీధర్ తో పాటు బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ బొట్టు శ్రీనివాసులు, పట్టణ సర్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దేవరకొండ మాశంకర్, కలీం, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్, కలగేరి గంగిరెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గంటల వ్యవధే ఉంది...

# సర్వేలో నిర్లక్ష్యం వద్దు.

పట్టణంలోని సంత సచివాలయం లో రెండు రోజుల స్పెషల్ సర్వే క్యాంపు.

ప్రక్రియను పరిశీలించిన పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ గోగిశెట్టి నరసింహారావు.

సర్వే సిబ్బందికి హాజరైన ప్రజలకు... టిడిపి నేత నిమ్మల శ్రీధర్ భోజన వసతి.





**గోరంట్ల జులై 11 సీమ వార్త సాయంత్రం.**
ఓటర్ల సర్వే ప్రక్రియ ఆదివారంతో ముగుస్తుందని సర్వే ప్రక్రియలో అర్హుల పేర్లు గుర్తించి నమోదు చేయడానికి కొన్ని గంటల వ్యవధి ఉందని విధి నిర్వహణలోని సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ ప్రచురించారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియ క్యాంపు పరిశీలనలో భాగంగా అబ్జర్వర్ భోగి శెట్టి నరసింహారావు తో పాటు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, నిమ్మల శ్రీధర్ లు ఉన్నారు.భారత ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో బి ఎల్ ఓ ల ఆధ్వర్యంలో జరుగుతున్న సర్ ఎన్నికల సమగ్ర సర్వే ప్రక్రియ ను పెనుగొండ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ నరసింగరావు పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ లు పర్యవేక్షించారు. గోరంట్ల పట్టణంలోని సంత మార్కెట్లో లొ గల సచివాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సర్వే ప్రక్రియ సమావేశం లొ బి ఎల్ ఓ లు అంగన్వాడీ కార్యకర్తలు, యానిమేటర్స్, వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్ల ల ఆధ్వర్యంలో ఓటర్ల ప్రక్రియ నిర్వహించారు. మండల కేంద్రంలోని సొంతం మార్కెట్లో గల నాలుగో సచివాలయంలో శనివారం నిర్వహించిన సర్వే కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆదివారం తో ముగుస్తాయని ఇప్పటివరకు సర్వేలో పాల్గొన్నని ఓటర్లు ఈ ప్రత్యేక శిబిరంలో నమోదు చేసుకోవాలని కోరారు. గోరంట్ల పట్టణంలోని 21 పోలింగ్ బూత్ లకు సంబంధించి స్పెషల్ క్యాంప నిర్వహించినట్లు తాసిల్దార్ మధు నాయక్ తెలిపారు.ఈ నేపథ్యంలో మండలములోని బూదిలి గ్రామంలో సైతం నిర్వహిస్తున్న సర్వే స్పెషల్ క్యాంపు ప్రక్రియను ఆర్డీవో ఆనంద్ తోపాటు, అబ్జర్వర్ గోగిశెట్టి నరసింహారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియలు పాల్గొన్న సిబ్బందికి మరియు హాజరైన ప్రజలకు టిడిపి నేత నిమ్మల శ్రీధర్ భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధు నాయక్, ఎంపీడీవో కమల భాయ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, నిమ్మల శ్రీధర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ బొట్టు శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ ఉమాశంకర్, పసుపులేటి శ్రీనివాసులు, ఆగిశం నాగరాజు, గిరిధర్ గౌడ్, జయరాం, అజంతుల్లా, వృషభ దేవుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామాంజినమ్మ, లక్ష్మీ దేవమ్మ, నాగమణి, శ్రీకాంత్, గంగిరెడ్డి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల మధ్య ఎడం పాటిద్దాం..!!

....పుట్టపర్తిలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ

....ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

....పిల్లల మధ్య సరైన ఎడం -- ఆరోగ్యకరమైన కుటుంబానికి ఆధారం- కలెక్టర్

....వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన









**పుట్టపర్తి, జూలై 11 సీమ వార్త సాయంత్రం.**
ప్రపంచ జనాభా దినోత్సవం--2026ను పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం పుట్టపర్తిలో ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.కుటుంబ నియంత్రణ, మాతా--శిశు ఆరోగ్యం, మహిళల సాధికారత, బాలికల విద్య, బాధ్యతా యుతమైన తల్లిదండ్రత్వం, మరియు సమతుల్య జనాభా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం సాగింది.జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి వై జంక్షన్ వరకు నిర్వహించిన ఈ భారీ అవగాహన ర్యాలీని కలెక్టర్ గారు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఈ ఏడాది నిర్దేశించిన నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచించారు.పిల్లల మధ్య సరైన ఎడం ఆరోగ్యకరమైన, ఆనందకరమైన కుటుంబానికి ఆధారం","పిల్లల మధ్య ఎడం పాటిద్దాం ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం"అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన కుటుంబ జీవితాన్ని నిర్మించుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రపంచ జనాభా దినోత్సవం ముఖ్య ఉద్దేశం కుటుంబ నియంత్రణ, జననాల మధ్య సరైన విరామం, మాతా--శిశు సంక్షేమం, మహిళల ఆరోగ్యం, బాలికల విద్య మరియు లింగ సమానత్వం వంటి అంశాలపై ప్రజలను చైతన్యపరచడమేనని తెలిపారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా అందిస్తున్న వివిధ రకాల కుటుంబ నియంత్రణ సేవలను ప్రతి అర్హులైన దంపతులు సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆఫీస్ ఫైరోజా బేగం ,డాక్టర్ సునీల్ కుమార్ (ఎన్‌సీడీ--సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్),కె. కళాధర్ (స్టాటిస్టికల్ ఆఫీసర్), వీరమ్మ(డిపిహెచ్ఎన్ఓ) , సుబ్రహ్మణ్యం (డిప్యూటీ డెమో) ,నాగరాజు (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్--ఎన్‌హెచ్ఎం)డాక్టర్ సుమదుర(వైద్యాధికారి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం--ఏనుమలపల్లి) డాక్టర్ గాయత్రి (వైద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం--పుట్టపర్తి)శివరామ్ (సీహెచ్ఓ),రామమోహన్ (సూపర్‌వైజర్) వీరితో పాటు జిల్లాలోని ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శనివారం
11 జూలై 2026

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వీడాలి.....ఫ్యాప్టో...!!!

**-14 న ఫ్యాప్టో ఉద్యమానికి ఉపాధ్యాయులు తరలి రండి.....**

**నంబులపూలకుంట: జులై 11** (సీమవార్త సాయంత్రం):కూటమి ప్రభుత్వం కొలువుదిరి రెండు సంవత్సరాలు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వఉద్యోగ ,ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్య వైఖరికి ప్రదర్శిస్తుందని,న దీనికి నిరసనగా జులై 14వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న పికెటింగ్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పలు పాఠశాలలు సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులే లక్ష్యంగా అనేక హామీలను ఇచ్చి అందలమెక్కిన తర్వాత పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. 2024లో 12వ పి.ఆర్.సిని సకాలంలో అమలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యంతర భృతిని ప్రకటిస్తామని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు డి.ఏలు ప్రకటిస్తామని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక గాయాలను మాన్పుతామని, ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు అండగా ఉంటామని నమ్మ పలికారని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ 12వ పి.అర్.సి కమిటీని నియమించలేదని, మధ్యంతర భృతి ప్రకటించలేదని, ఇప్పటికి నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయని, ఇప్పటికీ 20 వేల కోట్లకు పైగా బకాయిలు ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్నాయని, హెల్త్ కార్డుల సమస్య రోజురోజుకు తీసికట్టుగా తయారైందని లక్షలాది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందవలసి వస్తుందని ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు ఎందుకు కొరగాకుండా ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఇక ప్రభుత్వం వహిస్తున్న ఈ నిర్లక్ష్య పూరిత వైఖరిని ఇలాగే భరిస్తూ వెళ్తే మరింత నష్టం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున ఇక నిరీక్షించేది లేదని ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి మేలుకొలుపు చెబుతామని ఉపాధ్యాయ వర్గాలు జులై 14 వ తారీఖున పెద్ద ఎత్తున శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ పికెటింగ్ కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లాలోని వివిధ పాఠశాలలో



ఉపాధ్యాయులు సగానికి పైగా సెలవు పెట్టి పికెటింగ్ కార్యక్రమాన్ని జయప్రదం చేసి ప్రభుత్వానికి కళ్ళు తెరిచేలా ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ఎస్ టి యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రమణ నాయక్, శ్రీనివాసులు రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఏఈ ఉన్నట్టా... ...లేనట్టా

**లికరెంట్ సరఫరా కంటే కోతలే ఎక్కువ**

**లిరోజుకు కనీసం 20 సార్లు పవర్ కట్**

**లిగ్రూపులో మెసేజ్లు పెట్టి వినియోగదారులతో ఆడుకుంటున్న సిబ్బంది**

**ఓబులదేవరచెరువు (జూలై11)సీమవార్త** సాయంత్రం:మండల కేంద్రమైన ఓడి చెరువులో రోజుకు కరెంటు సరఫరా పలుమార్లు కట్ అవుతుండడంతో విద్యుత్ శాఖ ఏఈ ఉన్నట్టా....లేనట్టా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత 20 ఏళ్ల క్రితం ఓడి చెరువులో ఇలా రోజులో పలుమార్లు కరెంటు పోయి ప్రజలు ఇబ్బంది పడేవారు.అయితే ప్రస్తుత కరెంటు కోతలు ఆ రోజులను తలపిస్తున్నాయి. ఇటీవల కరెంటు కోత సమస్య జటిలమైంది. గతంలో ఎన్నడూ లేని కరెంటు సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోంది అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ శాఖ అధికారి పట్టించుకోక పోవడమా..... లేక సిబ్బంది నిర్లక్ష్యమా అనేది ప్రశ్నార్థకం. విద్యుత్ శాఖ సిబ్బంది ఇటీవల ఓడిసి టౌన్ ఫీడర్ అనే(వాట్సాప్) గ్రూపు క్రియేట్ చేసి ఇష్టారాజ్యంగా కరెంటు





వినియోగదారులతో ఆడుకుంటున్నారు. పవర్ కట్ చేయడం గ్రూపులో అర్థగంట,గంట కరెంటు రాదంటూ గ్రూప్లో మెసేజ్లు పెట్టడం.చేతులు దులుపుకోవడం ఇదే వారి విధులుగా మారాయి.కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతూ ఉండడంతో ప్రజలు ఉక్కపోతను భరించలేక పవర్ ఏమో నిల్...కరెంటు బిల్లు ఏమో ఫుల్ అన్న చందంగా విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కరెంటు నిరంతరం సరఫరా చేసి ప్రజలకు విద్యుత్ కోతల నుంచి ఉపశమనం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యుత్ కార్యాలయాన్ని చుట్టుముట్టి ఆందోళనలు చేపడుతామని పలువురు హెచ్చరిస్తున్నారు. (ఇటీవల విద్యుత్ సరఫరా లోపం విషయంపై వివరణ కోరడానికి సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ ను వివరణ కోసం ఫోన్ చేయగా ఆయన కూడా స్పందించలేదు.)

# ఏఎస్పీ రోహిత్ బదిలీతో అసాంఘిక కార్యకలాపాలకు ఆజ్యం

**మళ్లీ ఊపందుకొనున్న అసాంఘిక కార్యకలాపాలు**

**19 నెలల పాటు అసాంఘిక శక్తులకు చెక్ పెట్టిన అధికారి నిష్క్రమణ**

**"మీ మాటే ముఖ్యం" తో ప్రజల మన్ననలు పొందిన అధికారికి ఘన వీడ్కోలు**

**తాడిపత్రి, జులై 11, సీమ వార్త సాయంత్రం:** తాడిపత్రి నియోజకవర్గంలో అదనపు ఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి 19 నెలల పాటు విధులు నిర్వహించారు. ఈ కాలంలో అసాంఘిక కార్యకలాపాలు, రౌడీ షీటర్లు, అల్లరి మూకలపై ఉక్కుపాదం మోపారు. స్టేషన్ల పరిధిలో పరిష్కారం కాని సమస్యల కోసం "మీ మాటే ముఖ్యం" అనే కార్యక్రమాన్ని తాడిపత్రి, యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు నాలుగు మండలాల్లో నిర్వహించి 200కు పైగా పెండింగ్ ఫిర్యాదులు పరిష్కరించారు. ప్రజల పక్షాన నిలిచిన సేవలకు ప్రజలు "శభాష్ ఏఎస్పీ సాబ్" అంటూ కితాబిచ్చారు. డీజీపీ కార్యాలయం నుండి జూన్ 6న వెలువడిన బదిలీ ఉత్తర్వులతో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. కుటుంబపరమైన కారణాల వల్ల బదిలీ కొంత ఆలస్యమైంది. శుక్రవారం ఆయన చివరి సంతకాలతో రిలీవ్ ఫైళ్లు అందజేసి బదిలీపై వెళ్లిపోయారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ "తాడిపత్రి నియోజకవర్గంలో 19 నెలలుగా ఎన్నో రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై అనుభవాలు వచ్చాయి. అసాంఘిక కార్యకలాపాలు మటుమాయం చేయడమే లక్ష్యంగా పని చేశాను. మట్కా, పేకాట పూర్తిస్థాయిలో నివారించే దిశగా ప్రయత్నం జరిగింది. గంజాయి అరికట్టడంలో స్థానికంగా కొంత భరోసా లేకపోవడంతో అనుకున్న స్థాయిలో ఫలితం రాలేదు" అని అన్నారు. తన విధుల సమయంలో సహకరించిన పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఏఎస్పీ బదిలీతో నియోజకవర్గంలో మట్కా, పేకాట, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు మళ్లీ ఊపందుకుంటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఏఎస్పీ ఉంటే రాత్రిపూట నిశ్చింతగా నిద్రపోయేవాళ్లం. ఆయన వెళ్లడంతో



మళ్లీ భయం మొదలైంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గోరంట్ల చేరిన... సత్య సాయి అఖండ జ్యోతి

**... ఈనెల 8న తనకల్లు మండలంలో ప్రారంభమై గోరంట్ల చేరిన యాత్ర.**

**.... సత్య సాయి భజన మండలి జిల్లా సమన్వయకర్త విజయలక్ష్మి పర్యవేక్షణలో గోరంట్ల లో యాత్ర.**




**గోరంట్ల జులై 11 సీమ వార్త సాయంత్రం.** సత్య సాయి బాబా ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సాయి భక్తులు సత్య సాయి జిల్లాలో అఖండ జ్యోతి యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈనెల 8న జిల్లాలోని తనకల్లు మండలం చీకటిమనపల్లి నుంచి అఖండ జ్యోతి యాత్ర ప్రారంభమై కదిరి మీదుగా శనివారం గోరంట్లకు చేరుకుంది. సత్య సాయి బాబా జిల్లా సేవా ఆర్గనైజేషన్ అధ్యక్షులు సత్యనారాయణమూర్తి పర్యవేక్షణలో అఖండ జ్యోతి యాత్ర జిల్లా ఇంచార్జ్ శ్రీరామ్ శంకర నాత్ ఆధ్వర్యంలో కొనసాగుతోంది.ఈ కార్యక్రమాల్లో భాగంగా అఖండ జ్యోతి గోరంట్ల చేరుకోగానే పట్టణంలోని సత్య సాయి సదనం భవనం నుంచి సత్య సాయి భజన మండలి జిల్లా సమన్వయకర్త విజయలక్ష్మి పర్యవేక్షణలో గోరంట్ల పట్టణంలో ని వీధుల్లో సాయి భజనలు, కీర్తనల మధ్య అఖండ జ్యోతి యాత్ర సాగించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు అడుగడుగునా స్వాగతం పూజలు నిర్వహించి సత్య సాయి బాబా ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా సేవాసదనం మండల అధ్యక్షులు సుబ్బరాయుడు, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ఎంప్లాయిస్ యూనియన్ ధ్యేయం

**....ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు... పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు జీవైపి రావు**

**కదిరి జూలై 11 సీమ వార్త సాయంత్రం.** కార్మిక సమస్యల పరిష్కారమే ఎంప్లాయిస్ యూని యన్ ధ్యేయమని ఎంప్లాయిస్ యూనియన్ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జీవైపి రావు పేర్కొ న్నారు. శనివారం కదిరి డిపో ఆవరణంలో ఎంప్లాయిస్ యూనియన్ 75వ ఆవిర్భావ దినోత్సవం కదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కే దివాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను జిల్లా అధ్యక్షుడు జీవైపి రావు, సీనియర్ కామ్రేడ్ కే కృష్ణయ్య ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు జీవైపి రావు, కామ్రేడ్ కృష్ణయ్య, రీజినల్ నాయకులు పి శంకరప్ప, ఆర్ఎస్ రెడ్డి, ఖలీల్,కెవి రమణ, డిపో కార్యదర్శి ఎం కొండారెడ్డి, కోశాధికారి సుధీందర్ నాయకులు అక్బర్, ఎస్వి రత్నం, పురుషోత్తం తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మనల్ని పొందిన యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్ అన్నారు. కార్మికుల పని గంటలు తగ్గించడంలో తీవ్ర కృషి చేసిందని పేర్కొన్నారు. తొలిత ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాల్గొన్న ఉద్యోగులకు ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ నాయకులు ఎస్వీ రత్నం అల్పాహారం అందించారు. సమావేశానంతరం ఉద్యోగులు కేక్ కట్ చేసుకుని ఎంప్లాయిస్ యూనియన్ 75వ దినోత్సవాన్ని జరుపుకున్నారు.




## పుట్టపర్తి మండలంలో ఎస్ఐఆర్ కార్యక్రమం 87% పూర్తి -

....ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి



**పుట్టపర్తి, జులై 11 (సీమవార్త సాయంకాలం బ్యూరో) :-** పుట్టపర్తి మండలంలో ఎస్ఐఆర్ కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. మండల ప్రత్యేక అధికారి నాగరాజు, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి శుక్రవారం పలు గ్రామాల్లోని బిఎల్ఓ ల పనితీరును తనిఖీ చేశారు. జగరాజుపల్లి వెంకటగారిపల్లి, కొట్లపల్లి, పెడపల్లి, నిడిమామిడి గ్రామాల్లో జరుగుతున్న ఓటర్స్ మ్యాపింగ్, డిజిటలైజేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జగరాజుపల్లి నందు ఓటర్స్ మ్యాపింగ్ మరియు డిజిటలైజేషన్ 79.4%, వెంకటగారిపల్లిలో 79.53%, కొట్లపల్లిలో 80.32%, పెడపల్లిలో 84.10%, నిడిమామిడిలో 72.80% పనులు పూర్తయ్యాయనీ తెలిపారు. మండల పరిధిలో ఇప్పటివరకు 87% పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారి నాగరాజు మాట్లాడుతూ గ్రామాల్లోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించి జూలై 14 లోపు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారంను ఫోటోతో సహా సంబంధిత బృందాలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అందరూ సహకరించాలని, ఏవైనా సమస్యలుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం నిడిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, భోజన నాణ్యత, పరిశుభ్రతపై హెడ్ మాస్టర్ కు సూచనలు చేశారు.

## పదవి విరమణ సన్మాన సభ.



**పెనుకొండ జులై11 సీమవార్త సాయంత్రం:-** పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సుధాకర గుప్తా పదవి విరమణ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నూతన వర్గాన్ని ఏర్పాటు చేశారు. అంకిత భావంతో విశేషంగా కృషి చేసిన సుధాకర్ గుప్తాను పలువురు అభినందనలు తెలియజేశారు ఆత్మీయులు, ఆనందోత్సాల మధ్య, యువజన నాయకులు, ఆర్యవైశ్యులు ప్రముఖులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సంఘ అభివృద్ధి కి సమాజ సేవకు ఆయన అందించిన సేవలను పలువురు కొనియాడారు.అనంతరం సుధాకర్ గుప్తాను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆర్యవైశ్య నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కార్యక్రమం లో బుక్ స్టాల్ సూరి, సీనా, కాశి, సంఘ సభ్యులు, యువజన సంఘం సభ్యులు, ఆర్యవైశ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే



**ఎమ్మెస్ రాజు కు వినతి మడకశిర జూలై 11** సీమ వార్త సాయంత్రం ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పే సమ్మెలకు జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. మడకశిర తాలూకా జేఏసీ చైర్మన్ ఎల్. రాము , సెక్రటరీ జనరల్ కే. భూతన్న ఆధ్వర్యంలో మడకశిర పట్టణమునందుగల ఎమ్మెల్యే క్యాం కార్యాలయము నందు మడకశిర తాలూకా శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి గార్లకు దీర్ఘకాల ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. పి ఆర్ సి కమిషన్ ను వెంటనే వేయాలని ఆలస్యం అయితే 30% ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ 4 డి ఏ ను విడుదల చేయాలని, హెల్త్ కార్డులను తక్షణమే సరి చేయాలని, సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని , పెండింగ్ నందు ఉన్న సరెండర్ లీవ్స్ ను విడుదల చేసెందుకు పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకో వెళ్ళవలసిందిగా వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు డి. నరసింహప్ప, వై జోగప్ప, జి. రామకృష్ణ, రవికుమార్, సిగ్మతుల్లా, వెంకటేశులు అంజన మూర్తి, మోహన్, షేక్స్ వలి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## వలస వెళ్లినవారు తప్పకుండా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొనండి



మడకశిర జూలై 11 సీమ వార్త సాయంత్రం జీవన ఉపాధి కోసం మడకశిర నియోజ కవర్గం నుండి బెంగళూరులో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరు. ఈ నెల 14 తేదీన ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ చివరి తేదీ మన ఓటు మనకు ఆయుధం మరియు భద్రత దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒకరోజు రెండు రోజులు మీ పనులు మానుకొని మండలంలో మీమీ గ్రామాల్లోకి వచ్చి దయచేసి వెరిఫికేషన్ ఫారాలను నింపి బిఎల్ఓ కు అందజ ేయాలని అలాగే బి ఎల్ ఏ లు చివరి నాలుగు రోజులు మాత్రమే ఉంది కనుక మీ బూత్లలో పెండింగ్ ఉన్న వెరిఫికేషన్ ప్రక్రియను దగ్గరుండి పూర్తి చేయించవలసిందిగా వైకాపా పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ రెడ్డి తెలిపారు.

సీమ వార్త సాయంకాలం
శనివారం
11 జూలై 2026

# మహిళల సాధికారితయే సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం

## - రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రీజనల్ ఆఫీసర్ ఆరిఫ్ ఉల్లా

**అమరాపురం జూలై 11 సీమవార్త సాయంత్రం** మండల కేంద్రంలోని క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు సామాజిక ఆర్థిక అభివృద్ధితో పాటు మహిళా సాధికారిక పై అవగాహన కార్యక్రమాన్ని సిరా రోడ్డు ఇందిరమ్మ కాలనీలో ఉన్న బ్రాంచ్ కార్యాలయం నందు డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్ బాబు, ప్రాదేశిక వ్యవస్థాపకులు గౌస్ పీర్ ల అధ్యక్షతన శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రీజనల్ అధికారి ఆరిఫ్ ఉల్లా, అమరాపురం ఎస్సై వలి భాష, ఉపాధ్యాయుడు యంజారప్ప, సీనియర్ పాత్రికేయుడు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. క్రెడిట్ యాక్సి స్ గ్రామీణ్ శాఖ మేనేజర్ నాగేష్, కంపెనీ బి ఎస్ టి మహేంద్ర, ఏరియామేనేజర్ చంద్రశేఖర్ ,గంగాధర్ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మహిళల సాధికారిక మరియు సమానత్వం పెంపొందించడానికి క్రెడిట్ ఆసిస్ గ్రామీణ శాఖ మారుమూల గ్రామాల్లో ఎలాంటి మౌలిక వసతులు లేని మరియు జీవనోపాదులకు కష్టమై ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసుకొని పురుషులకు సమానంగా మహిళలు ఎదగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందని ప్రతి మహిళ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా మా సంస్థ యందు ఇన్సూరెన్స్ మరియు ఉన్నత విద్య తదితర రంగాల్లో మహిళల కుటుంబాలకు ప్రయోజనంచేకూర్చాలనే




లక్ష్యంతో ఏలాంటి షరత్తు లేకుండా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లించి అభివృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సై వలిభాష మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. లైంగిక వేధింపులు, గృహనిర్బంధం చిన్న పిల్లలపై అఘాయిత్యం తదితర అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపడానికి అనేక కొత్త చట్టాలు అమల్లో ఉన్నాయని వీటిపై మహిళలకు అవగాహన అవసరమన్నారు. మైనర్ బాలికలను వేధిస్తే పోక్స చట్టం కింద కేసు నమోదు చేస్తామన్నారు. ఉపాధ్యాయుడు యంజారప్ప మాట్లాడుతూ ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి మహిళలు కృషి చేయాలన్నారు. చిన్న పనులు చేసుకుంటూ నేడు దేశానికి సంపన్నులుగా ఉన్నటువంటి పరిస్థితులను ఆయన వివరించారు. ముఖ్యంగా అభివృద్ధి సాధించాలంటే క్రమశిక్షణ చాలా అవసరం అన్నారు. అనంతరం రుణ సౌకర్యాల గురించి మరియు ఫేక్ సమాచారం పట్ల ప్రత్యేక వీడియో ద్వారా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమరాపురం గుడిబండ మండలాల నుంచి అనేక మంది మహిళలు విచ్చేసి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన అవధూత సుబ్రాయప్ప స్వామీ 20వ ఆరాధ నోచ్చవము





**రొద్దం జూలై 11(సీమ వార్త సాయంకాలము)** మండలం లోని దందేపల్లి గ్రామములో శ్రీ అవధూత సుబ్రాయప్ప స్వామీ వారి 20వ ఆరాధన మహోచ్చవమును శనివారం స్వామీ వారి ప్రియ శిష్యులు మురళికృష్ణ , రమాదేవి, ముత్యాలమ్మా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీ విగ్రహం కు అభిషేకాలు, నిర్వహించారు. స్వామీ వారికి పుష్పా రాధన అలంకారము, కాగడకర్పూర హారతి, స్వామీ వారి పవలింపు, అలాగే మహామంగళ హారతి, అనంతరం తీర్థ ప్రాసాధాలు పంపిణీ చేశారు. అందులో భాగంగా అవధూత సుబ్బరాయప్ప స్వామీ చిత్ర పటాన్ని దందేపల్లి గ్రామములో ఊరేగింపు నిర్వహించారు. స్వామీ వారి దర్శనానినికి సూదూరా ప్రాంతాలు అయినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, తదితర చోట్ల నుండి పెద్ద ఎత్తున బక్తాదులు తరిలి వచ్చి స్వామీ వారి కి సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దందేపల్లి గ్రామస్థులు, బక్తాదులు పాల్గొన్నారు.అదేవిధంగా బక్తాధులకు అన్నధాన కార్యక్రమం ను నిర్వహించారు.

## సర్ సరళిని పరిశీలించిన బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధ....



**బద్వేల్ జూలై 11 సీమ వార్త. సాయంత్రం.** బద్వేల్ మండలం లక్మిపాలెం మరియు బద్వేల్ మున్సి పాలిటీ పరిధిలోని శ్రీ కృష్ణదేవరాయ నగర్ లో జరుగుతున్న స్పెషల్ ఇంట ెన్సివ్ రివిజన్ ( సర్ ) సరళని ఈ రోజు గౌరవ ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా పరిశీ లించారు. అనంతరం ఎమ్మెల్యే గారు ఓటర్ల తో మాట్లాడుతూ మీ అందరికి ఓట్ల ఫారాలు ఇచ్చారా మరియు (బిఎల్ఒ) లు మీకు అందుబాటులో ఉండి మీ ఓట్లు అన్ని ఆన్లైన్ లో ఎక్కించారా అని ఆరా తీయడం జరిగింది.అనంతరం అధికారులతో మాట్లాడుతూ మొత్తం ఎన్ని ఓట్ల ఫారాలు వచ్చాయి ఎన్ని డిజిటల్ చేశారు అని ఆరా తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి,బూత్ కన్వీనర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యద్దా రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ సాయి కృష్ణ,మాజీ కౌన్సిలర్ల శ్రీ సత్యం,మౌలాలి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక కార్యక్రమం



**మడకశిర జూలై 11 సీమ వార్త సాయంత్రం** శాసనసభ్యులు టీటీడీ పాలకమండల సభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ పై కల్లుమర్రి బూత్ 237 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు జాబితా సవరణ నూతన ఓటర్లు నమోదు కొరకు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్న బూత్ లో పాల్గొన్న మడకశిర అబ్జర్వర్ సుధాకర్ మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విశ్రాంత ఎంఈఓ గోవిందప్ప నరసేగౌడ్ (బజ్జి), ,కడుగుర్ నారాయణగౌడ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బద్రి రామలింగ పెద్ద మూర్తి, డీలర్ నాగభూషణం, నరసింహప్ప, మధుసూదన్, మల్లేష్,మారుతీ రెడ్డి ఫీడ్ అసిస్టెంట్ మోహన్ ,మూర్తి ,కేపీ నరసన్న , రంగనాథ్,కొండప్ప క్రిష్ణారెడ్డి నరసయ్య ఎల్లోటి శివప్ప రంగనాధ్ రామాంజప్ప మల్లికార్జున, పూజారి మూర్తి, వీటి వీటి రామాంజినేయులు నారాయణప్ప ఎస్ఎంసి నరసింహమూర్తి సిద్దప్ప మారుతీ రాజగోపాల్ సునీల్ , సిద్ధప్ప ,ముని కన్నేరప్ప ,గోవిందా,శంకర్ నరసింహప్పాతదితరులు పాల్గొన్నారు.

## సోమందేపల్లిలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం



**సోమందేపల్లి జూలై 11 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో శనివారం ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా వైద్యాధికారి ఓంకార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వాల్మీకి సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ లో మానవహారం ఏర్పడి చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులు వాడాలని,పిల్లల మధ్య ఎడమ ఆరోగ్యకరమని బిడ్డ బిడ్డకు మధ్య ఎడమ పాటించండని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పార్వతమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు రవీంద్ర, శ్యామలమ్మ, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఎంపిఎహ్ఏలు, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, ఫార్మసీ ప్రభాకర్ రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

## గోరంట్లలో... ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ




**గోరంట్ల జులై 12 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద శనివారం ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్యాణ శృతి ,డాక్టర్ వాసు ఆధ్వర్యం లో పట్టణ వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆరోగ్యాకర మైన సంతోష కుటుంబం, ఆరోగ్యమే మహా భాగ్యం, కాన్పు కాన్పు కి కనీసం 3 సంవత్సరాలు ఎడం ఉండాలని వంటి నినాదాలు చేస్తూ గోరంట్ల పురావీధులు తిరిగారు. ఈ కార్యక్రమం లో ఎంపీహెచ్ఈ ఓ ఎం ఎస్ వెంకటేశ్వర్లు, సూపర్ వాయిసర్ అబ్దుల్ రసూల్ , మహిళా ఆరోగ్య సహాయకులు, పురుష ఆరోగ్య సహాయకులు మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు

## కారు.. బైక్ ఢీ.. యువకుడు మృతి



**లేపాక్షి జూలై 11 సీమ వార్త సాయంత్రం.** లేపాక్షి మండలం కె. బసవన్నపల్లి చెరువు కట్ట కింద శనివారం కారు బైక్ ఢీకొన్న సంఘటనలో వీరేష్ అనే యువకుడు మృతి చెందాడు. బసవన్నపల్లి నుంచి కారు ఎదురుగా వస్తున్న బైక్ ఢీ కొనడం జరిగింది. ప్రమాదంలో బసవన్నపల్లి కి చెందిన వీరేష్ సంఘటన స్థలంలోని మృతిచెందాడు. యువకుడు వీరేష్ తల్లిదండ్రులు ఉన్నారు. వారి జీవనాధారం కుమారుడైన వీరేష్ నే చూసుకునేవారు. యువకుడు మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. తల్లిదండ్రులు విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిం చారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ ఐ నరేంద్ర తెలిపారు. శవ పరీక్ష నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## వేగంగా కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమం



**సోమందేపల్లి జూలై 11 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో గల 14 బూతుల బిఎల్ఓలు బిఎల్ ఎ యానిమేటర్స్ అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్లు వీఆర్ఓ వీఆర్ఏ ల సమావేశం పాత ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేశారు. మండలంలో గల మిస్సింగ్ ఓట్లను క్లియర్ చేయడానికి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. రేపటితో ముగియనున్న ఎస్ ఐ ఆర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి, ఎంపీడీఓ వెంకటలక్ష్మి, ఐసిడిఎస్ అధికారులు, రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, పట్టణ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ హస్తకళల రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్, మండల కన్వీనర్ వెంకటేష్, మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, పట్టణ అధ్యక్షులు సూరి పాల్గొని వారి ఓట్లను బూతుల వారిగా ఓటర్స్ ను పరిశీలించుకొని నమోదు చేశారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తులసి రెడ్డి



**వేంపల్లె, జులై 11, సీమవార్త సాయంకాలం :** వేంపల్లి వృషభ చలేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్,మురుకూటి బస్సు శివారెడ్డి శనివారం వేంపల్లి నక్కల కొండన్న తోట కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి నూతన గృహప్రవేశం చేశారు. సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881